## విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

ది. 28.08.2017 మరియు 29.08.2017 వ తేదీలలో కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ డి.గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్ వారి ఆధ్వర్యంలో విజయవాడ నగరములోని జాతీయ రహదారులపై ఆటోరిక్షాలలో పాసింజర్స్ ఓవర్ లోడింగ్ కి సంబందించి సిటీ ట్రాఫిక్ పోలీసు అధికారులు ట్రాన్స్ పోర్ట్ అధికారుల సహకారం కూడా తీసుకొని తనిఖీలు నిర్వహించి అధిక లోడు తో ఉన్న ఆటోల పై కేసులు నమోధు చేసి, నిబందనలకు విరుద్ధంగా ఉన్న ఆటోలను సీజ్ చేసినారు.

ఇందులో భాగంగా విజయవాడ సిటీలోని 5 ప్రాంతాలలో అనగా 1. ఇబ్రహీంపట్నం నుండి గొల్లపూడి 2. కనకదుర్గ వారధి నుండి పకీరుగూడెం 3. గన్నవరం నుండి ఎనికేపాడు 4. పై.వి. రావు. ఎస్టేట్ నుండి కండ్రిక 5. యన్.టి.ఆర్. సర్కిల్ నుండి కంకిపాడు ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ కు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ల సహకారం కూడా తీసుకొని ఈ 2 రోజులలో తనిఖీలు చేసి పర్మిట్ కు మించి ప్రయాణికులతో వెళ్తున్న మొత్తం 45 ఆటో లను సీజ్ చేసినారు, మరియు 257 ఆటో డ్రైవరులకు ఈ-చల్లాన్లు, 267 ఆటో డ్రైవరులకు ఈ-నోటీసులు ఇచ్చినారు.

ఈ సంధర్బం గా ప్రతి ఆటో డ్రైవరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ , ఆర్.సి., ఇన్సూరెన్స్ , పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి అని, పర్మిట్ నిబందనలను పాటించి పరిమితిలోపే ప్రయాణికులను ఎక్కించాలి అని, ఖాకీ యూనిఫారం ధరించాలి అని, ఆటోలను పరిమితి వేగంతో నడపాలని తెలియపరచడమైనది. అదే విధంగా ఆటోలో ఎవరైనా ప్రయాణికులు వారి బ్యాగు లను మరియు వస్తువులను వదిలి వెళ్లిపోతే వెంటనే సమీపంలో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది కి వశపర్చాలని తెలియపరచడమైనది,

పైన తెలిపిన నిబంధనలు పాటించని యడల ఆటో డ్రైవరుల పై ఎం.వి. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని, ఓవర్ లోడింగ్ చేసే ఆటో డ్రైవరుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుంది అని మరియు ఎవరైనా ఆటో డ్రైవరులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపిన ఎడల ఆటోల యజమానిపై కటినచర్యలు తెసుకొనబడతాయి అని తెలియపరచడమైనది.

@@@